స్టేట్ ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా ఎం.రమేష్

తాండూరు, ఫిబ్రవరి 16: వికారాబాద్ జిల్లా, తాండూరు నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, టీపీసీసీఉపాధ్యక్షుడుఎం.రమేష్‌మహరాజ్‌కు రాష్ట్ర స్థాయి పదవి వరించింది. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్‌గా రమేష్‌ను నియమించారు. ఈ కమిషన్ ఛైర్మన్‌గా రాజయ్యను నియమించగా కమిటీ సభ్యులుగా ఎం.రమేష్, సుధీర్‌రెడ్డి, నెహ్రూనాయక్‌లను నియమించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తాండూరుకు మొదటి నామినేటెడ్ పోస్టు దక్కింది.



కులగణనతో అన్ని వర్గాలకు సమన్యాయం



ర్యాలీ నిర్వహిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ తదితరులు

మేడ్చల్ ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కులగణనతో తెలంగాణలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ తెలిపారు. కులగణన తీర్మానానికి మద్దతుగా శుక్రవారం సాయంత్రం ఆయన సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో అన్నివర్గాల ప్రజలకు కులగణనతో సమ న్యాయం జరుగుతుందన్నారు. కులగణన నిర్ణయం చరిత్రాతకమైన నిర్ణయమన్నారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం తెలంగాణ శాసనసభలో కులగణనపై తీర్మానం ప్రవేశపెట్టడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై మరింత నమ్మకం పెరిగిందన్నారు. కులగణనతో ప్రధానంగా బీసీ వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని చెప్పడానికి కుల గణనే సాక్ష్యమన్నారు.

డీఎస్పీల బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన వికారాబాద్ డీఎస్పీ అంజయ్య

వికారాబాద్, ఫిబ్రవరి 16: వికారాబాద్ డీఎస్పీగా సి. అంజయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు వికారాబాద్ డీఎస్పీగా ఉన్న నర్సింహులు బదిలీ కావడంతో కొత్తగా అంజయ్య డీఎస్పీగా ఇక్కడికి బదిలీపై వచ్చారు.

తాండూరు డీఎస్పీగా బాలకృష్ణారెడ్డి

తాండూరు: తాండూరు డీఎస్పీగా బాలకృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లో మెట్రోరైల్ డీఎస్పీగా పనిచేస్తున్న బాలకృష్ణారెడ్డి బదిలీపై తాండూరు వచ్చారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేస్తున్న శేఖర్‌గౌడ్‌ను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

మేడారం జాతరకు తాండూరు బస్సులు

తాండూరు, ఫిబ్రవరి 16: మేడారం జాతరకు తాండూరు నుంచి 46బస్సులను పంపిస్తున్నట్లు డిపో మేనేజర్ సమత తెలిపారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు డిపోలో ఉన్న మిగతా 47 బస్సులతో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తామన్నారు. వారం రోజుల పాటు సగం బస్సులను మాత్రమే నడుపనుండడంతో ప్రయాణికులకు కొంత అసౌకర్యం ఏర్పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో బస్సులు నడుస్తాయన్నారు.

ఎన్‌సీసీలో చేరి దేశానికి సేవచేయాలి



ఎన్‌సీసీ పరేడ్‌లో పాల్గొన్న అనురాగ్ యూనివర్సిటీ ఎన్‌సీసీ అభ్యర్థులు, ఎన్‌సీసీ అధికారులు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 16: విద్యార్థులు ఎన్‌సీసీలో చేరి దేశానికి సేవచేయాలని ఎన్‌సీసీ గ్రూప్‌కెప్టెన్ వర్షాగోఖలే అన్నారు. మండలంలోని వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ ఎన్‌సీసీ అభ్యర్థుల మూడు సంవత్సరాల శిక్షణకాలం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అభ్యర్థులకు ఆమె ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల పాటు కఠోరశిక్షణ పూర్తి చేసిన ఎన్‌సీసీ అభ్యర్థులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో వింగ్ కమాండర్ డీఎస్ఎన్ మూర్తి, సీటీవో డాక్టర్ మల్లేష్ పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానం వాయిదా

దోమ, ఫిబ్రవరి 16: మండలంలోని మోత్కూర్ పీఏసీఎస్ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం శుక్రవారం వాయిదా పడినట్లు సీఈవో యాదగిరి తెలిపారు. సొసైటీ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం శుక్రవారం నిర్వహించాలని ప్రతిపాదనలు సిద్ధం చేయగా ఉన్నతాధికారులు రాకపోవడంతో వాయిదా పడినట్లు తెలిపారు. మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా అవిశ్వాసం నెగ్గాలంటే తొమ్మిది మంది డైరెక్టర్లు మద్దతు తెలపాల్సి ఉంటుంది. ఛైర్మన్ రేసులో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది. డైరెక్టర్లతో ఛైర్మన్ పదవి కోసం బేరసారాలు కొనసాగుతుండగా ఛైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే.

పీఏసీఎస్ ఛైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్

కులకచర్ల, ఫిబ్రవరి 16: కులకచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ ఎన్నికకు జిల్లా సహకార సంఘాల అధికారి ఈశ్వరయ్య నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈనెల 18న ఉదయం 9గంటలకు స్థానిక కార్యాలయంలో ఛైర్మన్ ఎన్నిక ఉంటుందని, డైరెక్టర్లు పాల్గొనాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం డైరెక్టర్లకు నోటీసులు అందజేశారు. సంఘంలో 13 మంది డైరెక్టర్లు ఉండగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఛైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. ఛైర్మన్ రేసులో కొత్తగా డైరెక్టర్‌గా ఎన్నికైన తిరుమలాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు కనకం మొగులయ్య పేరు బలంగా వినిపిస్తోంది.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

దోమ, ఫిబ్రవరి 16: బొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వెంకట్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై పరిగి అగ్నిమాపక శాఖ అధికారులు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం షఫీ, అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


A VI ANAND FANTASY From the Director of

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50	సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.40,1.25,4.25,7.20,10.15	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40



మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.45am	ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 4.30pm
ఏషియన్ సినీమార్క్ - ఆర్.సి.పురం 4.30pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 10.50am	కె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm

తిరందాస్ 70 - కరీంనగర్, రంగ 70 ఎంఎం - వనపర్తి, శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట, భువనేశ్వరి 70ఎంఎం - విజా, సీతారామ 70ఎంఎం - ఇల్లందు, శ్రీనివాస 70 ఎంఎం - నర్సాపూర్, శ్రీనివాస 70ఎంఎం - ఆమంగల్, బృందావన్ 70ఎంఎం - ఆర్మూర్, వేంకటరమణ 70 - జడ్చర్ల, మార్కండేయ 70ఎంఎం - నెక్కొండ, హరిహర 70ఎంఎం - జమ్మికుంట

BHAVANI FILMS 9848028739

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.15,6.00,9.15

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 2.15,9.00	కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.15	వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ 6.15pm	తార్నాక 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30,2.20,5.05,8.00,10.45	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.20,3.40,7.00,10.20	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.20,7.30,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.05,4.15,7.20,10.35	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.00,6.40,10.00	సినిమాస్ - బాలానగర్ 10.10,1.30,7.30,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,7.35,10.55	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.10,6.40,10.00	సినిమాస్ - చందానగర్ 10.00,1.20,7.30,10.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20,1.40,5.00,7.40,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00,4.20,10.55	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.10,7.40

GLOBAL CINEMAS LLP



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.00pm	INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 5.05pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.45pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.30pm	మంత్రామాల్ - అత్తాపూర్ 7.25pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.20pm	సుధా - శాలిబండ 5.10pm
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 4.30pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.45pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 5.05pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.55,7.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.30pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.25pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.10pm	టివోలి - సికింద్రాబాద్ 4.45pm

GLOBAL CINEMAS LLP

SUPER HIT నేడే చూడండి
గోదావరి అందాలను అద్భుతంగా చూపించిన చిత్రం



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05am	INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 11.00am

SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మల్లికార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30	మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	
తార్నాక 70 - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00am	శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.00am	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,10.55	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.45pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.05pm	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 3.10pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 7.05pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.05pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.05pm	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 5.00pm
PVR గలేరియా - పంజాగుట్ట 5.00pm	మంత్రామాల్ - అత్తాపూర్ 10.45pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40,1.00	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,1.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.15,4.30
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 10.50pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.10
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 12.10,3.40	సినిమాస్ - చందానగర్ 10.00,4.10
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.50,3.20,10.10
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 11.40,3.10	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,4.20
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.45pm	షా షమోన్‌షా - చింతల్ 2.45pm

SRIMATHA CREATIONS RELEASE 9396820630

RS PRAVEEN KUMAR BIOPIC
SUPER HIT నేడే చూడండి



మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35am
PVR గలేరియా - పంజాగుట్ట 10.10am
INOX జిఎస్ఎమ్ మాల్ - మదీనగూడ 11.00am
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 11.30am

PRAVEEN IPS MOVIE TEAM 9989522999

డీఆర్‌పీఆర్వోగా బాధ్యతలు చేపట్టిన చెన్నమ్మ



కలెక్టర్‌ను కలిసిన డీపీఆర్వో

వికారాబాద్, ఫిబ్రవరి 16 : వికారాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో)గా చెన్నమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వికారాబాద్‌లో విధులు నిర్వహించిన మహమ్మద్ ఆరిఫొద్దీన్ గద్వాల్ డీపీఆర్వోగా బదిలీ అయ్యారు. అక్కడ పనిచేసిన చెన్నమ్మ బదిలీపై వికారాబాద్‌కు వచ్చారు. బాధ్యతలు చేపట్టే క్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌ను వారి చాంబర్లలో ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు.

గులాబీలో చీలికలు.. హస్తంలో చేరికలు!

- కాంగ్రెస్‌లో చేరిన జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి, ఆమె కుమారుడు రినీష్‌రెడ్డి
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు

రంగారెడ్డి అర్బన్, తాండూరు, ఫిబ్రవరి 16 : కాంగ్రెస్‌లో కీలక నేతల చేరికలతో రాజకీయ పరిణామాలు ఏవిధంగా మారబోతున్నాయనే అంశం ఆసక్తిరంగా మారింది. తాజాగా మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సతీమణి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సునీతారెడ్డితో పాటు ఆమె కుమారుడు రినీష్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం సీఎం ముఖ్య సలహాదారు వేంనరేందర్‌రెడ్డి పట్నం ఫ్యామిలీని వెంటబెట్టుకొని అసెంబ్లీకి తీసుకెళ్లారు. అక్కడ సీఎం రేవంత్‌రెడ్డి సునీతారెడ్డి ఆమె కుమారుడు రినీష్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరికల సందర్భంగా గాంధీ భవన్ సందడిగా మారింది. చేవెళ్ల లోక్‌సభ సీటుపై హామీతోనే పట్నం సునీతామహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారనే వార్తలు వినిపిస్తున్నాయి. చేవెళ్ల నుంచి బీజేపీ, బీఆర్ఎస్ తరపున బలమైన అభ్యర్థులు బరిలో ఉండటంతో కాంగ్రెస్ కూడా నియోజకవర్గంపై పట్టున్న పట్నం ఫ్యామిలీని రంగంలోకి దింపాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పలు దఫాలుగా చర్చలు జరిపిన పట్నం కుటుంబ సభ్యులు ఎట్టకేలకు ఎంపీ సీటు కోసం లైన్ క్లియర్ కావడంతో సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలుస్తోంది.

మహేందర్‌రెడ్డి ఇంటి వద్ద కోలాహలం

ఉదయం నుంచి హైదరాబాద్‌లోని మహేందర్‌రెడ్డి ఇంటి దగ్గర కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో కోలాహలం నెలకొంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి నాయకులు తరలి వచ్చారు. గాంధీ భవన్‌లోను ఇదే కోలాహలం కనిపించింది. అయితే తన అనుచరులు ఎవరు కూడా పార్టీలో కలవలేదు. త్వరలో నియోజకవర్గాల ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీలో చేర్చుకోవాలని పార్టీ పెద్దలు నిర్ణయించడంతో మిగితా నాయకులెవరు చేరలేదు. కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, కాల్వ సుజాత, లక్ష్మికాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హస్తం గూటికి అల్లు అర్జున్ మామ

టాలీవుడ్ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంజర్ల చంద్రశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం గాంధీభవన్‌లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీ పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. తనకు బీఆర్ఎస్‌లో అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తన సొంతగూటికి చేరానని, గతంలో యూత్ కాంగ్రెస్‌లో పనిచేశానని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున హైదరాబాద్ శివార్లలో ఇబ్రహీంపట్నం లేదా మరో నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనుకున్నాను. కానీ చాన్స్ లభించలేదన్నారు. ఆయన మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తితో ఉన్నట్లు, అందుకే కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రచారం సాగుతోంది.

23ఏళ్ల తర్వాత గాంధీభవన్‌కు..

రాజకీయంగా 1992 నుండి ప్రతిపక్షంలోనే ఉన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి 23 ఏళ్ల తర్వాత గాంధీభవన్ వచ్చారు. 2000 సంవత్సరంలో మహేందర్‌రెడ్డి మేనమామ మాజీ హోంమంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తర్వాత ఆయన భౌతికకాయాన్ని గాంధీభవన్‌కు తీసుకొచ్చిన సమయంలో టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న మహేందర్‌రెడ్డి తప్పనిసరి పరిస్థితుల్లో గాంధీభవన్‌కి వచ్చారు. అప్పటికింకా రాజకీయాల్లోకి రాని సునీతారెడ్డి కూడా ఆయన వెంట వచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు గాంధీభవన్‌కు వచ్చారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

జడ్పీ చైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి వెంట తాండూరుకు చెందిన పలువురు శుక్రవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్‌లో చేరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నపరిమళ్, మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, బషీరాబాద్ పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, బషీరాబాద్‌కి చెందిన శంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి, డీవై నర్సింలు ఉన్నారు.

ఎండోమెంట్ చేతికి వేంకటేశ్వరాలయం

- ఇక నుంచి ప్రభుత్వం ఆధీనంలో నిర్వహణ
- ఈవోను నియమించిన దేవాదాయ శాఖ

పరిగి, ఫిబ్రవరి 16 : పరిగి పట్టణంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయం ఎండోమెంట్ శాఖ పరిధిలోకి వెళ్లింది. ఇక నుంచి దేవాలయ నిర్వహనంతా అధికారుల పర్యవేక్షణలో కొనసాగబోతుంది. 37 ఏళ్ళ క్రితం ఈ దేవాలయాన్ని నిర్మించగా రాజకీయ ఆధిపత్యం కారణంగా కొంతకాలంగా వివాదంగా మారింది. 2016లో నాటి (ప్రస్తుత) ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి ఈ దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ఆశాఖ పరిధిలోకి వెళ్ళింది. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కె.మహేశ్‌రెడ్డి ఎన్నికైన తర్వాత నాటి ఆయల కమిటీ అప్పటి మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దేవాదాయ శాఖ తాత్కాలిక స్టే ఇచ్చిన కారణంగా పాత కమిటీ ఐదేళ్ళు కొనసాగింది. దేవాలయం పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి రూ.35 నుంచి రూ.50 లక్షల నిధులు కేటాయించగా, విరాళాల ద్వారా వచ్చిన మరో రూ.60 లక్షలతో కలిపి మొత్తం కోటికిపై వ్యవయంతో దేవాలయాన్ని పునర్నిర్మించారు. ఇటీవల ఎమ్మెల్యేగా ఎన్నికైన టి.రామ్మోహన్‌రెడ్డి దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవాలని తిరిగి లేఖ రాశారు. ఈ మేరకు సంబంధిత అధికారులు ఇటీవల దేవాలయాన్ని సందర్శించి పరిశీలించారు. ఆలయ నిర్మాణం, స్థలం, దుకాణాలు, ఆదాయం, ఖర్చులు, ఆభరణాల వివరాలను తెలుసుకున్నారు. దేవాలయ పునర్నిర్మాణానికి వచ్చిన ప్రభుత్వ నిధులు, విరాళాల వివరాలు పది రోజుల్లో అందజేయాలని అధికారులు ఆలయ కమిటీకి చెప్పారు. దేవాలయ నిర్వహణ ఇక ప్రభుత్వం పరిధిలోనే జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ మేరకు కార్యనిర్వహణ అధికారిని (ఈవో) కూడా ప్రభుత్వం నియమించింది. ఇక నుంచి నిత్యపూజలు, నిర్వహణ, ఉత్సవాలు అన్నీ ప్రభుత్వం పర్యవేక్షణలోనే కొనసాగనున్నాయి.



శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం

ఇక నుంచి ప్రభుత్వం పరిధిలో జరుగుతాయి.

దేవాలయం ఇక నుంచి దేవాదాయశాఖ పరిధిలోనే కొనసాగుతుంది. ఆలయానికి ప్రాథమికంగా మూడెకరాల స్థలం, 22 దుకాణాలు ఉన్నట్లు గుర్తించాం. ప్రభుత్వం ఇచ్చిన నిధులు, విరాళాల వివరాలు, నిర్మాణానికి చేసిన ఖర్చుల వివరాలు ఇవ్వాలని ఆలయ కమిటీకి సూచించాం. షాపులను త్వరలోనే స్వాధీనం చేసుకుంటాం. దేవుడి ఆభరణాలు కొన్ని ఇతరుల దగ్గర ఉన్నట్లు గుర్తించాం. వాటిని సేకరిస్తాం.



\- శ్రీనివాస్, ఈవో

గనులపై రాయల్టీని తగ్గించాలి : ఎమ్మెల్యే

- అసెంబ్లీలో మాట్లాడిన మొదటి సారే నియోజకవర్గ సమస్యల ప్రస్తావన
- కందిబోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూరు, ఫిబ్రవరి 16 : రాష్ట్రంలో సుద్ద, నాపరాయి రాయల్టీ కర్ణాటక కన్నా ఎక్కువ ఉన్నందని, దాన్ని తగ్గించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. రాయల్టీని పెంచడం వల్ల సంబంధిత వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. అసెంబ్లీలో మాట్లాడిన మొట్టమొదటి సారే తాండూరు నియోజకవర్గ సమస్యలపై శుక్రవారం ఆయన గళమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ల సొంత జిల్లా అని ఎమ్మెల్యే గుర్తుచేస్తూనే, నియోజకవర్గ సమస్యలను సభలో ఎమ్మెల్యే విన్నవించారు. తాండూరు కంది పంటకు దేశవ్యాప్తంగా జీఐ గుర్తింపు పొందిందని, కందిబోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలోని కోట్‌పల్లి, జుంటుపల్లి ప్రాజెక్టుల ఆధునీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. తాండూరులో మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, ఐటీఐ కాలేజీలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. బషీరాబాద్ జూనియర్ కళాశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, అధ్యాపకులను నియమించాలని విజ్ఞప్తి చేశారు.

ఇన్నీ సమస్యలా... రోహిత్‌రెడ్డి తీర్చలేదా!

తాండూరులో ఇంకా ఇన్నీ సమస్యలున్నాయా! మా పార్టీ నుంచి గెలిచి అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పిన రోహిత్‌రెడ్డి ఎంతో చేశారనుకున్నా.. సమస్యలు తీర్చలేదా అని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్
- నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన ఉద్యోగులు



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

వికారాబాద్, ఫిబ్రవరి 16 : సీపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ (ఓపీఎస్) విధానాన్ని కేంద్రప్రభుత్వం పునరుద్ధరించి అమలు చేయాలని టీఎన్జీవోస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. శివకుమార్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తామెప్పుడూ వ్యతిరేకిస్తామని చెప్పారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి అజ్మత్ పాషా, అసోసియేట్ అధ్యక్షుడు నర్సింహులు, కోశాధికారి రమేష్, మండలాధ్యక్షుడు మల్లేష్ గౌడ్, వైస్‌ప్రెసిడెంట్ అరుణకుమారి, ఉమెన్ జాయింట్ సెక్రటరీ శ్రావణి, జాయింట్ సెక్రటరీస్ హీరాలాల్, సాయి కుమార్, ఆఫీస్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, నిర్మల శ్రీదేవి, విజయ్, లాలూ, నరేందర్, శ్రీకాంత్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు వాసు, మాణిక్యం, వివిధ శాఖల ఫోరం అధ్యక్షులు, ఉద్యోగులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బదిలీలు సర్వసాధారణం : ఎస్పీ



బదిలీపై వెళుతున్న పోలీసు అధికారులను సన్మానిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, ఫిబ్రవరి 16 : ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని ఎక్కడికి వెళ్లినా ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సూచించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి బదిలీ అయిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీ అయిన పోలీస్ అధికారులు వెంటనే వారి స్టేషన్‌ల పరిధిలోని ముఖ్యమైన సమాచారం సున్నితమైన విషయాలను తెలుసుకోవాలని చెప్పారు. అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్, పరిగి డీఎస్పీ కరుణసాగర్, వికారాబాద్ డీఎస్పీగా పనిచేసి బదిలీపైన వెళుతున్న నర్సింహులు, తాండూరు నుంచి బదిలీపై వెళుతున్న శేఖర్‌గౌడ్, బదిలీపై వచ్చిన బాలకృష్ణరెడ్డి, సైబర్ సెక్యూరిటీ వింగ్‌కు బదిలీపైన వెళుతున్న హనుమంత్‌రావు, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

స్క్రాబ్ గోదాంలో అగ్నిప్రమాదం

- ఎగసిపడిన మంటలు
- మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది



మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

పూడూరు, ఫిబ్రవరి 16 : వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మన్నెగూడ సమీపంలో పొలాల మధ్య ఉన్న స్క్రాబ్‌గోదాంలో శుక్రవారం మంటలు చెలరేగడంతో భారీ అగ్నిప్రమాదం జరిగింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న వికారాబాద్ ఫైర్ సిబ్బంది 3 గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. స్క్రాబ్ గోదాంలో అక్రమంగా నిల్వ ఉంచిన మెడీ వేస్టేజ్ కెమికల్ బాటిల్స్ ప్లాస్టిక్ వస్తువులు ఉండటంతో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. దీంతో పక్కనే ఉన్న గులాబీతోట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఈ విషయమై చన్‌గోముల్ ఎస్సై మధుసూదన్‌రెడ్డిని వివరణ కోరగా తమకు సమాచారం లేదని తెలిపారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

- డీఎల్పీవో శంకర్‌నాయక్



పన్నుల వసూలును పరిశీలిస్తున్న డీఎల్పీవో

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 16 : మార్చి నెలాఖరు వరకు గ్రామపంచాయతీల్లో ఇంటి పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని డీఎల్పీవో శంకర్‌నాయక్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పన్నుల వసూళ్లలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శుక్రవారం ఆయన బురాన్‌పూర్ గ్రామంలో పర్యటించారు. బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 52 శాతం పన్నులు వసూలు అయినట్లు తెలిపారు. తాండూర్ డివిజన్ వ్యాప్తంగా రూ.3 కోట్ల 31 లక్షల ఇంటి పన్నుల వసూలు పెండింగ్ ఉండగా ఇప్పటి వరకు రూ.1కోటి 67 లక్షలు వసూలు అయినట్లు చెప్పారు. బురాన్‌పూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణంలో ప్రైవేట్ వ్యక్తులు, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా సమస్యను పరిష్కరించాలని సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్



విజయభాస్కర్‌ను సత్కరిస్తున్న అధికారులు, సిబ్బంది

వికారాబాద్, ఫిబ్రవరి 16 : వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా విజయభాస్కర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. పలువురు సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఏప్లస్



సంబురాలు చేసుకుంటున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 16 : ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నేషనల్ అక్రిడేషన్ కౌన్సిల్‌లో(న్యాక్) ఏ ప్లస్‌గ్రేడ్ వచ్చింది. దీంతో శుక్రవారం కళాశాలలో కేక్ కట్‌చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సీఈవో శ్రావణ్, ప్రిన్సిపాల్ అప్పారావు నాయుడును అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల నిరంతర కృషి, విద్యార్థుల శ్రమ అన్నీ కలిస్తేనే న్యాక్‌ను సాధించామని తెలిపారు. రానున్న మూడు నెలల్లో కళాశాలకు అటానమస్ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, విజ్ఞాన్ స్కూల్స్ చైర్‌పర్సన్ రాణిరుద్రమదేవి యాజమాన్యాన్ని అభినందించారు.

కాగ్నానదిలో ఇసుకను కొల్లగొడుతున్న అక్రమార్కులు

- అనుమతికి మించి ఇసుక తరలింపు



ఇసుకను ట్రాక్టర్‌లో నింపుతున్న కూలీలు

బషీరాబాద్, ఫిబ్రవరి 16 : ప్రభుత్వ అభివృది పనులు, ప్రైవేటు నిర్మాణాల పేరిట అనుమతి పొందిన కొంత మంది ట్రాక్టర్ యజమానులు ఇదే అదనుగా కాగ్నానదిని తోడేస్తున్నారు. నిబంధనల ప్రకారం ట్రాక్టర్‌కు మూడు ట్రిప్పుల చొప్పున అనుమతి ఇస్తే ఆరు ట్రిప్పులకు పైగా ఇసుకను తరలిస్తూ నవాంద్గీ శివారులోని వాగును ఖాళీ చేస్తున్నారు. ఇదంతా రెవెన్యూ, మైన్స్ అధికారులకు తెలిసినా అంతగా పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి డీడీ రూపంలో రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది. బషీరాబాద్ రెవెన్యూ కార్యాలయం నుంచి ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలకు అధికారులు ఇసుకను తీసుకునేందుకు వారంలో మూడు రోజులు అనుమతులు జారీ చేస్తున్నారు. అనుమతి ఇచ్చిన రోజు ప్రతి ట్రాక్టర్‌కు మూడు ట్రిప్పుల ఇసుకను తరలించేందుకు రెవెన్యూ అధికారులు అనుమతి పత్రాలు జారీ చేస్తున్నారు. ట్రాక్టర్ల యజమానులు ఒక్కో ట్రిప్పుకు ప్రభుత్వానికి రూ.600 చలానా కట్టి ఇసుక అనుమతి పొందుతున్నారు. వీరికి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇసుకను తరలించడానికి సమయం కేటాయిస్తూ అనుమతిస్తున్నారు. ఇదే అదనుగా కొంత మంది ట్రాక్టర్ల యజమానులు, గుత్తేదారులు అక్కడున్న మైన్స్ సిబ్బందిని మచ్చిక చేసుకుని అనుమతుల పేరిట ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి. నది వద్ద మైన్స్, రెవెన్యూ సిబ్బంది ఇసుక ట్రాక్టర్లకు వే బిల్లులు ఇస్తున్నా వారికి డబ్బు ఆశచూపి నిర్ణీత సమయం దాటినా కూడా ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతి పేరిట మూడు.. అక్రమంగా మరో రెండు, మూడు ట్రాక్టర్ల ఇసుకను తరలించడం ఇక్కడ షరా మూములేనన్న చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా అనుమతుల పేరుతో ఇసుక అక్రమ దందాకు పాల్పడుతున్నా వారిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని నవాంద్గీ గ్రామ యువకులు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ గూటికి నవాంద్గీ సొసైటీ చైర్మన్, ఏఎంసీ మాజీ చైర్మన్



సునీతారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వెంకట్‌రాంరెడ్డి, తదితరులు

బషీరాబాద్, ఫిబ్రవరి 16: నవాంద్గీ పీఏసీఎస్ చైర్మన్ ఎ.వెంకట్‌రాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ అరుణగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.సుధాకర్‌రెడ్డి, గొట్టిగ శ్రీనివాస్‌రెడ్డి, పి.మాణిక్‌రెడ్డి, నాయకులు శుక్రవారం కాంగ్రెస్ గూటికి చేరారు. పట్నం సునీతారెడ్డి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు మద్దతుగా పెద్దసంఖ్యలో నాయకులు హాజరై వెంట నడిచారు. అనంతరం సునీతారెడ్డి వీరికి కాంగ్రెస్ కుండువాకప్పి స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఇదేబాటలో మరికొంత మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సమాచారం.

తీరొక్క పండ్ల చెట్లకు ఆవాసం ఆతోట

- ప్రతికూల పరిస్థితిల్లోనూ ముందంజ



పూతతో ఉన్న కాజు చెట్టును చూపిస్తున్న కృష్ణ

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 16 : నగరానికి చేరువలో ఇక్కడి వాతావరణంలో పండని అనేక రకాల పండ్ల మొక్కలను పెంచి పోషించి, ఫలాలను అందుకుంటున్నారు ఓ రైతు. ఆయనే నారపల్లికి చెందిన నిమ్మకాయల కృష్ణ. ఘట్‌కేసర్‌లో ఆయనకు ఆరెకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో వివిధ రకాల పండ్లచెట్లను పెంచుతున్నారాయన. ఆ తోటలో తీరొక్క పండ్లు దొరుకుతాయి. వాటితోపాటు తీగజాతి మొక్కలైన కాకర, బీర, సొర, చిక్కుడు, టమాట, వంకాయ, ఉల్లి, మొక్కజొన్న పంటతోపాటు పలురకాల ఆకు కూరలను కూడా సాగు చేస్తున్నారు. అంతటా ప్రతికూల పరిస్థితులు ఏర్పడినా ఆ తోటలో మాత్రం సానుకూలతే ఉంటుంది.

అంతా సేంద్రీయ పద్ధతే

ఇక్కడ అన్ని పంటలకూ సేంద్రీయ ఎరువునే ఆయన వాడుతున్నారు. దీంతో మొక్కలన్నీ ఏపుగా పెరిగి నిగనిగలాడుతున్నాయి. సేంద్రీయ ఎరువులను వాడి పండించిన ఆర్గానిక్ పంటలకు మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ పద్ధతులను అవలంబిస్తున్నారు.

తీరొక్క పండ్ల నిలయం

కృష్ణ తోటలో అనేక రకాల పండ్ల చెట్లు ఉన్నాయి. ప్రధానంగా రామసీతాఫలం, లక్ష్మణఫలం, స్టార్‌ఫ్రూట్స్, దానిమ్మ, బొప్పాయి, జామ, పనసపండ్ల చెట్లు ఉన్నాయి. లక్ష్మణఫలాలకు ఎక్కువ డిమాండ్ ఉంది, ఇవి క్యాన్సర్ నివారణకు ఔషధంగా పనిచేస్తాయని భావించి వీటిపై చాలా మంది మక్కువ చూపుతున్నారు. అలాగే రామసీతాఫలం చెట్లు కూడా ఇక్కడ విరివిగా ఉన్నాయి.

మొక్కల ఎంపికలోనే జాగ్రత్తలు

అనేక రకాల పండ్ల మొక్కలను బెంగుళూరు, రాజమండ్రిలోని కడియంకు వెళ్లి తీసుకువచ్చినట్లు కృష్ణ తెలిపారు. మార్కెట్‌లో కనింపించన అనేక రకాల పండ్ల మొక్కలను ఇక్కడ సాగుచేస్తున్నారు. అందుకోసం ఆయన నిరంతరం శ్రమిస్తూ ఎక్కువ సమయం తోటలోనే గడుపుతున్నారు.

నిరంతర కృషితో అన్నీ సాధ్యమే రైతు

తోటను జాగ్రత్తగా గమనిస్తుండాలి. మొక్కలకు ఏ సమయంలో ఎరువులు వేయాలి, ఏ సమయంలో నీళ్లు పెట్టాలి వంటి జాగ్రత్తలు అవసరం. ఎక్కువ సమయం తోటలోనే ఉండి పని చేస్తా. ఏమైనా సమస్యలు వస్తే తోటల సాగులో అనుభవం కలిగిన వారితో చర్చించి సస్యరక్షణ చర్యలు తీసుకుంటా.

\-నిమ్మకాయల కృష్ణ, యజమాని

ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్‌లో వర్గపోరు

- దుకాణ సముదాయాలు, ఇతర స్థలాల విషయంలో తగాదాలు



మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

తాండూరురూరల్, ఫిబ్రవరి 16 : తాండూరు ముస్లిం వెల్ఫేర్‌లో గ్రూపు తగాదాలు నెలకొన్నాయి. వెల్ఫేర్‌లోని నాయకులు అబ్దుల్‌హాదీ, కమల్ అఖ్తర్ మధ్య దుకాణ సముదాయ, ఇతర భూముల వ్యవహారాల్లో గ్రూపు విభేదాలు ఏర్పడి గొడవలకు దారితీస్తున్నాయి. ఈ మేరకు శుక్రవారం తాండూరు ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కమల్ అఖ్తర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమల్ అఖ్తర్, పలువురు నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని దుకాణ సముదాయం, ఖబ్రస్థాన్, ఈద్గాల భూముల వ్యవహారాల్లో అబ్దుల్ హాదీ ఆటలు చెల్లవని పేర్కొన్నారు. కేవలం అబద్ధపు మాటలు, డాక్యుమెంట్లతో కాలం వెళ్లదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. దుకాణ సముదాయాలు ముస్లిం వెల్ఫేర్‌వేనని, వాటిని సంబంధించిన మండల సర్వే రిపోర్టు కూడా ఉందని చెప్పారు. అట్టి దుకాణాలు, స్థలాలపై వారికి ఎలాంటి హక్కు లేదన్నారు. అబద్దాలతో ప్రజలను ఎక్కువ రోజులు మోసం చేయలేరని విమర్శించారు. ముస్లీం వెల్ఫేర్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ బాబర్, ప్రధాన కార్యదర్శి ఖాలీద్ సైఫుల్లా, ఉపాధ్యక్షుడు బాసిత్‌అలీ, శుకూర్ ఖాన్, ఖయ్యూం, ఖలీల్‌ఉల్లా, ఆసిఫ్ అలీ, డాక్టర్ జియా, సలీం, ఇమాన్‌ఖాన్, ఇంతియాజ్ బాబా, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేకం



వికారాబాద్: ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు



పరిగి: ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీజీ నర్సింగ్‌రావు

వికారాబాద్, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజావ్యతిరేకమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్యలు అన్నారు. రైతు, కార్మిక కర్షక చట్టాలు పటిష్ఠంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు. ముందుగా ఆర్డీవో కార్యాలయం నుంచి ఎమ్మార్పీ చౌరస్తా వరకు డప్పువాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ పది సంవత్సరాల నుంచి దేశంలో రైతులు, కార్మికవర్గం, వ్యవసాయ కూలీలకు చేసిందేమీ లేదన్నారు. ఎన్నడూ లేని విధంగా నిత్యవసరాల ధరలు పెంచి పేదల నడ్డివిరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో దేవుళ్లను అడ్డం పెట్టుకుని బీజేపీ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. ఈ నిరసనలో నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, అనసూయ, రేణుక, అనిత, అక్బర్, శ్రీనివాస్, భారతి, లక్ష్మి, వసంత, రేణుక, బుచ్చయ్య, శంకర్, జ్యోతి పాల్గొన్నారు.

కొడంగల్/కొడంగల్ రూరల్: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిద్దామని సీపీఐ నాయకులు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.మహమూద్, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహీం, సీపీఐ నాయకులు ఇందనూర్ బషీర్ పిలుపునిచ్చారు.. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వారు కొడంగల్‌లో నిరసన తెలిపారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వరంగ సంస్థల ప్రవేటీకరణను ఆపాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులపై కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు మూతుల రాజు, శ్యామ్ సుందర్, గౌరారం లక్ష్మణ్, ఎర్రరాజు, ఏఐవైఎఫ్ నాయకులు ముస్తఫా పాల్గొన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో సీపీఐ నాయకుడు, రైతు సంఘం జిల్లా నాయకుడు గంటి సురేశ్‌కుమార్ అంబేడ్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్, రాములు, బాబ్యానాయక్, చందర్‌నాయక్, తులసిరామ్, పాండ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య కార్మికులతో కలిసి అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు రాజు, మోహన్, వెంకటయ్య, రవీందర్, కార్మికులు మల్లేశ్‌యాదవ్, సాయిలు, రాములు, సుమిత్ర, పద్మ, సిద్దమ్మ, లక్ష్మీ సుశీల, వెంకటమ్మ పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఆవరణలో శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అధ్యక్షుడు గౌరారం గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ గౌడ్, నరేందర్, అలీముద్దీన్, రహీం, లక్ష్మయ్య, ఎమ్మార్సీ సిబ్బంది గౌస్, ఖలీల్, సీఆర్పీ సోమ్లు, మధ్యాహ్న భోజన కార్మికులు నీలమ్మ, సుశీలమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

పరిగి: కార్మిక, రైతు ప్రజా వ్యతిరేకి ప్రధాని మోదీని గద్దె దింపాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డిజీ నర్సింగ్‌రావు అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పరిగిలో సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగిలోని కొడంగల్ చౌరస్తా నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. మెయిన్ రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన మగ్గిపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.నర్సమ్మ, మంగమ్మ, వెంకట్‌రాంలు, ఎండీ హబీబ్, సత్తయ్య, రఘురామ్, కిష్టయ్య, నరేష్ పాల్గొన్నారు.



కొడంగల్: విలేకరులతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ నాయకులు

తాండూరురూరల్: కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు బాలశంకర్, శేఖర్, రాజు, జంగయ్య, సురేష్‌రెడ్డి, చైతన్య తదితరులు డిమాండ్ చేశారు. తాండూరు సీసీఐ కర్మాగారం మెయిన్ గేటు ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాజు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



తాండూరు రూరల్: సీసీఐ కర్మాగారం మెయిన్‌గేటు ఎదుట ఏఐటీయూసీ నిరసన

కార్మిక చట్టాలను రద్దు చేయడం సిగ్గుచేటు

మేడ్చల్ ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : కేంద్రం 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ అన్నారు. కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన సమ్మె సందర్భంగా శుక్రవారం మేడ్చల్ పట్టణంలోని అంబేడ్కర్ సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నరేష్, కొమురయ్య, నర్సింగ్‌రావు, శ్రీలత, పద్మ, వసంత, ప్రేమలత, మల్లేష్, ప్రవీణ్, పెంటయ్య పాల్గొన్నారు.

శామీర్‌పేట: మండల కార్యాలయాల ఎదుట సీఐటీయూ జిల్లా నాయకుడు కిష్టప్ప ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఐఎఫ్‌టీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



మేడ్చల్: మేడ్చల్ ఆర్టీసీ డిపో ఎదుట సీఐటీయూ నాయకుల ర్యాలీ



ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మికులు

ఘట్‌కేసర్: దేశంలో కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాల జిల్లా నాయకులు చింతల యాదయ్య, కల్లూరి జయచంద్ర ఆరోపించారు. దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ సమ్మెలో భాగంగా ఘట్‌కేసర్‌లో శుక్రవారం మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ కార్మికులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబిత, రామచంద్రం, అశోక్, దాసు, నర్సింహ, సోమయ్య, మల్లేష్, రాంకుమార్, శ్రీను, ఉపేందర్, సుచిత్ర, నాగమణి, సునిత, అలివేలు, యాదగిరి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

పరిగి, ఫిబ్రవరి 16: అనుమానాస్పద స్థితిలో ఓ వృద్ధురాలు మృతిచెందింది. ఈ ఘటన మండలంలోని గడిసింగాపూర్‌లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన హరిజన నర్సమ్మ, ఎల్లయ్యలు భార్యాభర్తలు. వీరికి సంతానం లేదు. గతంలో ఎల్లయ్య మృతి చెందగా, నర్సమ్మ గడిసింగాపూర్‌లోనే ఒంటరిగా నివాసముంటోంది. శుక్రవారం ఉదయం ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. నర్సమ్మ ముఖంపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. నర్సమ్మకు గ్రామంలో 2.28 ఎకరాల భూమి ఉంది. ఆస్తి కోసం దాయాదులు తరచూ గొడవ పడుతుండేవారని మృతురాలికి వరుసకు కొడుకు అయిన శేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నర్సమ్మ మృతిపై అనుమానాలు ఉన్నాయని, విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు. ఈమేరకు పరిగి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడు..

పరిగి, ఫిబ్రవరి 16: బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి నజీరాబాద్ శివారులో చోటుచేసుకుంది. పూడూరు మండలం కేరవెళ్లి గ్రామానికి చెందిన మంగలి రాఘవేందర్(28) శుక్రవారం పరిగికి వచ్చారు. రాత్రి తిరుగు ప్రయాణంలో నజీరాబాద్ శివారులోని రోడ్డు పక్కన గల డివైడర్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో రాఘవేందర్ తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు ఎక్కుతుండగా జారిపడి..

- మహిళకు తీవ్రగాయాలు

పరిగి, ఫిబ్రవరి 16: బస్సు ఎక్కుతుండగా కాలుజారి పడిన మహిళ తీవ్రగాయాలపాలైంది. ఈ ఘటన పరిగి బస్టాండ్‌లో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బొంరాసిపేట్ మండల కేంద్రానికి చెందిన మహిళ సత్యమ్మ అనే మహిళ శుక్రవారం రాత్రి పరిగి బస్టాండ్‌లో కొడంగల్ వైపు వెళ్లే బస్సు ఎక్కుతుండగా జారి కిందపడింది. బస్సు కాళ్లపై నుంచి వెళ్లడంతో సత్తమ్మ రెండు కాళ్లు విరిగాయి. ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరిగి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మూడుచింతలపల్లి తహసీల్దార్‌గా వెంకటనర్సింహారెడ్డి బాధ్యతలు స్వీకరణ



తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రెవెన్యూ సిబ్బంది

మూడుచింతలపల్లి, ఫిబ్రవరి 16: మూడుచింతలపల్లి మండల నూతన తహసీల్దార్‌గా వెంకటనర్సింహారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఉప్పల్ డివిజన్‌కు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై మూడుచింతలపల్లి మండలానికి తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయనకు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీటీ నాగజ్యోతి, ఆర్ఐలు నరేశ్, రాఘవ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన టీటీడీపీ నాయకులు



ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ డీఎస్ రజినిని కలిసిన టీటీడీపీ నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 16: నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ డీఎస్ రజినిని శుక్రవారం ఆమె చాంబర్‌లో టీటీడీపీ మండల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో టీటీడీపీ మండల అధ్యక్షుడు వేముల సంజీవగౌడ్, ఉపాధ్యక్షుడు సామాల జగన్‌మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు బొట్టు సూర్యనారాయణ, పాటి సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కీసర ఆర్డీవోగా వెంకట ఉపేందర్‌రెడ్డి

కీసర, ఫిబ్రవరి 16: కీసర ఆర్డీవోగా వెంకట ఉపేందర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. కీసర ఆర్డీవోగా విధులు నిర్వహించిన రాజేష్‌కుమార్ స్థానంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఈవోగా విధులు నిర్వహించిన రమాదేవి ప్రభుత్వం నియమించారు. అయితే, అనుకోని విధంగా రాజేంద్రనగర్ ఆర్డీవోగా బదిలీపై వెళ్లాల్సిన వెంకట ఉపేందర్‌రెడ్డి కీసర ఆర్డీవోగా బదిలీపై రావడంపై స్థానికంగా చర్చనీయాశమైంది. ఇది వరకు వెంకట ఉపేందర్‌రెడ్డి కీసర తహసీల్దార్‌గా విధులు నిర్వహించడం గమనార్హం.

'పట్నం' కుటుంబంతోనే జిల్లా అభివృద్ధి



జడ్పీచైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

బంట్వారం, ఫిబ్రవరి 16: పట్నం కుటుంబం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని రొంపల్లి ఎంపీటీసీ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ సునీతా మహేందర్‌రెడ్డి సమక్షంలో గాంధీభవన్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి చెందాలంటే సునీతారెడ్డితోనే సాధ్యమన్నారు. ఆయనతో పాటు కోట్‌పల్లి బీఆర్‌ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఆమె సమక్షంలో పార్టీలో చేరారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ రమేష్ ఉన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం అందజేత



ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద దాత కిరణ్ బోనేటి

పూడూరు, ఫిబ్రవరి 15: మండలంలోని పెద్ద ఉమ్మెంతల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు బీజేపీ నాయకులు కిరణ్ బోనేటి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తన సొంత డబ్బులతో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఇప్పించారు. ఈసందర్భంగా కిరణ్‌ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జాజుల అనిల్, రాజు, ప్రకాష్, శేఖర్, రవి, రాఘవేందర్‌రెడ్డి, మహేష్, మల్లేష్, మాణిక్యం, నర్సింహులు, శ్రీనివాస్‌చారి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు

కొడంగల్, ఫిబ్రవరి 16: విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కొడంగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. జీహెచ్ఎంగా సుజాత, డీఈవోగా తస్మిన్ ఫాతీమా, కలెక్టర్‌గా హజరా ముస్కాన్‌తో పాటు పలువురు విద్యార్థులు తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

23న చెంగోల్ మల్లికార్జునస్వామి ఆలయ వార్షికోత్సవం

తాండూరురూరల్, ఫిబ్రవరి 16 : ఈనెల 23వ తేదీన మండలంలోని చెంగోల్ మల్లికార్జునస్వామి ఆలయ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు, శివస్వాములు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 23వ తేదీన ఉదయం 5.30 గంటలకు సుప్రభాతం, 6గంటలకు రుద్రాభిషేకం, 12.5గంటలకు శివపార్వతుల కల్యాణం కార్యక్రమాలు జరుగనున్నాయి. అనంతరం మహాప్రసాద వితరణ, బోనాలు, స్వామి వారి పల్లకీసేవ, భజన, ఊరేగింపు, రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

అనంతగిరిలో రథసప్తమి వేడుకలు



వికారాబాద్: గరుడ వాహనంపై స్వామివారు

వికారాబాద్, ఫిబ్రవరి 16: అనంతగిరి శ్రీ అనంతపద్మ నాభ స్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం సప్త వాహన సేవ నిర్వహించి స్వామి వారిని ఊరేగించారు. సూర్యప్రభ, హనుమంత, ముత్యాల పందిరి, గరుడ, గజ, సింహ, చంద్రప్రభ వాహనాలపై స్వామి వారిని ఆలయ పురవీధుల గుండా ఊరేగించారు. వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి దంపతులు స్వామి వారిని దర్శించుకోగా భక్తులు సైతం పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ పద్మనాభం, ఈవో నరేందర్, ఆలయ అర్చకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

శ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ సమీపంలోని సూర్య భగవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీసేవ నిర్వహించారు. ఆలయంలో గీతాపారాయణ కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కొడంగల్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

కొడంగల్: పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సప్త వాహనాలపై స్వామి వారిని శ్రీదేవి, భూదేవి సమేతంగా మాడ వీధుల్లో భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారు సూర్యప్రభ, చంద్రప్రభ, గరుడ, కల్పవృక్ష, శేషవాహనాలపై దర్శనమిచ్చారు. రథసప్తమి సందర్భంగా స్వామివారికి భక్తులు అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



కొడంగల్: వేంకటేశ్వరస్వామిని ఊరేగిస్తున్న ఆలయ ధర్మకర్తలు, అర్చకులు

వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ



కులకచర్లలో పడిపూజలో పాల్గొన్న భక్తులు

కులకచర్ల, ఫిబ్రవరి 16: మండల కేంద్రంలోని అయ్యప్ప కొండ శివనామస్మరణతో మారుమోగింది. కొండపై ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపడి పూజ శుక్రవారం శివస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు. గురుస్వాములు జంగం వంశీ కార్తీక్, చంద్రశేఖర్‌లు మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది శివస్వాములు పూజల్లో పాల్గొన్నారు. స్వాములు, భక్తులకు డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అనిల్ కుమార్‌రెడ్డి, పీరంపల్లి రాజు, కృష్ణయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, బ్లాక్-బీ అధ్యక్షుడు భరత్‌కుమార్, నాయకులు కుమ్మరిస్వామి, వెంకటయ్యగౌడ్, అయ్యప్ప సేవా సమితి సభ్యులు వెంకట్‌రాంరెడ్డి, ఈశ్వరయ్య, శివకుమార్, శ్రీనివాస్, గురుస్వాములు చెన్నయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమోగిన పాంబండ

కులకచర్ల, ఫిబ్రవరి 16: బండవెల్కిచర్ల పాంబండ శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం శివనామస్మరణతో మారుమోగింది. వందలాది మంది భక్తులు శుక్రవారం శివమాల ధారణ చేశారు. అర్చకులు పాండువర్మ భక్తులకు మాలధారణ చేవారు. 21 రోజుల పాటు దీక్ష చేసి శివరాత్రికి శ్రీశైలం వెళ్లి మల్లికార్జునస్వామిని దర్శించుకుంటారు. గతంలో కంటే ఈసారి భక్తులు అత్యధికంగా శివమాల ధరించడంతో గ్రామాల్లోని శివాలయాల్లో శివనామస్మరణ మారుమోగుతోంది.



పాంబండపై శివమాలధారణ చేసిన భక్తులు

భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత ఉత్సవాలు

బషీరాబాద్, ఫిబ్రవరి 16: మండలంలోని ఇందర్‌చెడ్‌లో గ్రామదేవత ఉత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. తాజా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి స్వగ్రామం కావడంతో గ్రామ దేవత ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు శ్రీశైల్‌రెడ్డి, ఇందర్‌చెడ్ రాజు, సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, రామలింగారెడ్డి పాల్గొన్నారు.



ఇందర్‌చెడ్‌లో గ్రామదేవతను దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి



మాట్లాడుతున్న ఎంఈవో హరిశ్చంద్ర

దోమ, ఫిబ్రవరి 16: విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని ఎంఈవో హరిశ్చంద్ర అన్నారు. దోమ, బొంపల్లి, కిష్టాపూర్, దాదాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులకు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థుల కనీస సామర్థ్యాలు, చదవడం, భాష నైపుణ్యాలను పెంపొందించాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. ఈ సమావేశంలో మండల నోడల్ అధికారి వెంకట్, దోమ పాఠశాల హెచ్ఎం రాములు, జయరాం, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

కులకచర్ల: మండలంలోని ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల సముదాయ సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు గైర్హాజరు కాకుండా చూడాలని, దస్తూరి నైపుణ్యాన్ని మెరుగుపర్చాలన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేందుకు బోధనోపకరణాల సామాగ్రిని ఉపయోగించాలన్నారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కులకచర్ల: సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చదువుతో పాటు క్రీడలపట్ల ఆసక్తి చూపాలి



కప్ గెలుచుకున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 16: విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ రాధిక అన్నారు. మండలంలోని అంకుషాపూర్ ప్రిన్సిటన్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం క్రీడాకారినులు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన టోర్నమెంట్‌లో ఖో-ఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఖో-ఖో క్రీడాకారులను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ సౌజన్య, అధ్యాపకులు వరలక్ష్మి, క్రీడాకారిణీలు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



కేరెల్లిలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

ధారూరు, ఫిబ్రవరి 16: మండలంలోని కేరెల్లిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీరోడ్డు పనులకు శుక్రవారం ప్రజా ప్రతినిధులు, నాయకులు భూమిపూజ చేసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ నుంచి సంగారెడ్డి ఇంటి వరకు రూ.5లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోవర్దన్, నాయకులు చెన్నారెడ్డి, సంగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బషీరాబాద్: మండల కేంద్రంలోని మజీద్ వద్ద రూ.6లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారం, ఎంపీపీ ప్రోత్సాహంతో ఈ నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రియాజ్, అనూఫ్, నర్సింహ, శ్రీకాంత్, సంతోష్, నరేష్, మజీద్ కమిటీ అధ్యక్షులు పకీరహ్మద్, రఫీక్, ఇబ్రహిం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు



ఇంగ్లీష్ ఆవశ్యకతను వివరిస్తున్న ప్రిన్సిపాల్ రాజారాం

కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 16: కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను నిర్వహిస్తున్నట్లు కోర్సు డైరెక్టర్ రాంబాబు తెలిపారు. కళాశాలలో శుక్రవారం ఆయన విద్యార్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇంగ్లీష్ ఆవశ్యకతను అధ్యాపకురాలు స్వప్న తెలిపారు. భవిష్యత్‌లో ఇంగ్లీష్‌తో కలిగే లాభాలను, ఉద్యోగ అవకాశాల గురించి ప్రిన్సిపాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానం వివరించారు. ఈ సమావేశంలో అధ్యాపకులు అన్నపూర్ణ, రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.